నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

సోమవారం 07/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్



**⏭ మాజీ సీఎం కేసీఆర్**

**⏭ బీఆర్ఎస్‌పక్ష సమావేశం**

**టీ మీడియా , సెప్టెంబర్ 6 , హైదరాబాద్ బ్యూరో :**
కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్ అని మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ అధ్యక్షతన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఆ పార్టీ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ నేతలతో ఆయన చర్చించారు. బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారు : తమ ప్రభుత్వం పోవడం ఖాయమని కాంగ్రెస్ నేతలకు అర్థమైందన్న కేసీఆర్?, అందువల్లనే అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పాలన చేతకాకే సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకరంగా బూతుపురాణం చేస్తున్నారని, అలాంటి వారితో చర్చలకు అసెంబ్లీకి రావాలా? అని నిలదీశారు. తన చావు కోరుతూ పదేపదే స్పీచ్‌లు ఇస్తున్నారని, అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలి : కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ఉధృతమైన పోరాటం చేయాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ తెలిపారు. (మిగతా 5లో)

# విజయ్ కాదు రాహుల్ గాంధీనే



**⏭ ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి: కేసీ వేణుగోపాల్**

**టి మీడియా, సెప్టెంబర్ 6, ఢిల్లీ బ్యూరో:**
కొద్ది రోజులుగా ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థికి సంబంధించి పలు ఊహాగానాలు వస్తున్న వేళ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీనే నాయకత్వం వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం రోజు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కేసీ వేణుగోపాల్ ఇలా వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో టీవీకే పార్టీ తమ నాయకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి సి. విజయ్ జోసెఫ్‌ను ఇండియా కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదించిందన్న వార్తలను వేణుగోపాల్ ఖండించారు. విజయ్ గురించి ప్రస్తావిస్తూ విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ– ఆ కథనాల్లో నిజం లేదని, టీవీకే అలాంటి డిమాండ్ ఏం చేయలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎవరూ ఇలాంటి గందరగోళ పరిస్థితుల్ని సృష్టించవద్దని, ఇండియా కూటమి ముఖచిత్రంగా రాహుల్ గాంధీనే ఉంటారని వెల్లడించారు.

రాహుల్ కార్యక్రమాలకు మంచి స్పందన వస్తోంది!
రైతులు, యువత, విద్యార్థులకు సంబంధించిన అనేక సమస్యలపై రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న రాజకీయ కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా కూడా విశేష ఆదరణ లభిస్తోందని కేసీ వేణుగోపాల్ తెలిపారు. విద్యార్థులు, రైతులు, యువత ఇలా ఏదైనా ఆయన నాయకత్వంలో జరుగుతున్న పోరాటాల గురించే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎక్కువగా చర్చ జరుగుతోందని ప్రశంసలు కురిపించారు. అయితే రాహుల్ గాంధీనే ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తారా అని విలేకరులు మరోసారి ప్రశ్నించగా– కచ్చితంగా అంటూ వేణుగోపాల్ క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం భారతీయులు అత్యధికంగా ఆదరించే ప్రముఖ నాయకుల్లో రాహుల్ గాంధీనే ముందు వరుసలో ఉంటారని, ఆయన తీసుకునే నిర్ణయాలను, చేసే పనులను ప్రజలంతా ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నారని చెప్పారు. కొన్ని రాష్ట్రాల్లో తమ భాగస్వామ్య పక్షాల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, ఇండియా కూటమి మాత్రం ఇప్పటికీ బలంగానే ఉందని చెప్పుకొచ్చారు.
ఇండియా కూటమి బలంగా ముందుకు సాగుతోంది. కొన్ని రాష్ట్రాల్లో కూటమి మిత్రపక్షాలే ఒకదానితో ఒకటి పోటీపడుతుండటం, (మిగతా 5లో)

# వివాహ వేడుకలో విషాదం



**⏭ 22 మందికిపైగా మృతి**

**టీ మీడియా , సెప్టెంబర్ 6 , ఢిల్లీ బ్యూరో :**
కాంగో రాజధాని కిన్షాసాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ వివాహ వేడుక జరుగుతున్న భవనంలో శుక్రవారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కనీసం 22 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.కిన్షాసా ఉత్తర ప్రాంతంలోని లింగ్వాలాలో ఈ ఘటన జరిగింది. ఓ భవనంలో శుక్రవారం రాత్రి వివాహ వేడుక ప్రారంభమైంది. ఈ క్రమంలో భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో అక్కడ ఉన్నవారిలో తీవ్ర భయాందోళన నెలకొంది. దాంతో వారంతా ప్రాణాలు (మిగతా 2లో)

# భారత్, చైనా బార్డర్ వివాదం

**⏭ ఇరు దేశాల అధికారుల చర్చలు**

**టీ మీడియా , సెప్టెంబర్ 6 , ఢిల్లీ బ్యూరో :**
భారత్– చైనా మధ్య సరిహద్దు సమస్యల వేళ కీలక పరిణామం జరిగింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎస్ఏసీ) వెంబడి ఉన్న వాచా–దమై సరిహద్దు సమావేశ కేంద్రం వద్ద భారత్, చైనా సైన్యాలు ఆదివారం తమ తొలి 'కార్ప్స్ కమాండర్' స్థాయి చర్చలను జరపనున్నాయి. తూర్పు సెక్టార్‌లో 'కార్ప్స్ కమాండర్' స్థాయి అధికారుల మధ్య ఈ తొలి సమావేశం సెప్టెంబర్ 6న జరగనుందని, ఇది ఆ ప్రాంతంలో కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం భారత భూభాగంలోని వాచా సరిహద్దు సమావేశ కేంద్రంలో జరగనున్నట్లు పేర్కొన్నాయి. సరిహద్దు సమస్యలు నెలకొన్న ప్రాంతంలో చైనా దళాలు తీసుకున్న వైఖరిని ఎదుర్కోవడంలో భారత సైన్యం చాలా దృఢమైన వైఖరిని అవలంబించిందని వెల్లడించాయి.

**ఎల్ఏసీపై చైనా, భారత్‌కు భిన్నమైన అభిప్రాయాలు**

ఈ సమావేశంలో భారత తరఫున మూడో కార్ప్స్



కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ గిరీష్ కాలియా ప్రాతినిధ్యం వహిస్తారు. అరుణాచల్ ప్రదేశ్–చైనా మధ్య ఉన్న ఎల్ఏసీని భారత సైన్యానికి చెందిన రెండు కార్ప్స్ విభాగాలు పర్యవేక్షిస్తాయి. వీటిలో తేజ్‌పూర్ కేంద్రంగా పనిచేసే నాలుగో కార్ప్స్, రంగాపహార్ కేంద్రంగా పనిచేసే మూడో కార్ప్స్ ఉన్నాయి. వాస్తవాధీన రేఖ విషయంలో భారత్, చైనాల మధ్య భిన్నమైన అవగాహనలు ఉన్నాయి. దీంతో కొన్నిసార్లు క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తున్నాయి.

# బద్దలైన అగ్నిపర్వతం



**⏭ 50వేల అడుగుల ఎత్తుకు ఎగసిపడిన బూడిద**

**టీ మీడియా , సెప్టెంబర్ 6 , ఢిల్లీ బ్యూరో :**
ఇండోనేసియాను మరోసారి ప్రకృతి విపత్తు భయాందోళనకు గురిచేస్తోంది. జావా, సుమత్రా దీవుల మధ్య ఉన్న (మిగతా 2లో)

# 369 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

**⏭ టెండర్లకు టీజీ రెడ్కో ఆహ్వానం**

**టీ మీడియా , సెప్టెంబర్ 6 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత పెంచడంతో చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతులను భారీగా విస్తరించేందుకు తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్కో) కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మొత్తం 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణ, అప్‌గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ కోసం ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లను (సీపీఓలు) (మిగతా 2లో)



# 369 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి)
ఆహ్వానిస్తూ టెండర్ల ప్రకటనను జారీ చేసింది.
ఈవీ ఎకోసిస్టమ్ అభివృద్ధి
తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వాటికి అనుగుణంగా పబ్లిక్ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పెరుగుతున్న విద్యుత్తు వాహనాల మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ రంగం ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళిక చేసింది. దీర్ఘకాలికంగా, వాణిజ్యపరంగా నిలకడైన ఈవీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడమే టీజీ రెడ్కో ముఖ్య లక్ష్యం అని రెడ్కో ఎండీ ముషారఫ్ ఫారూఖీ పేర్కొన్నారు.

# వివాహ వేడుకలో విషాదం

(మొదటి పేజీ తరువాయి)
కాపాడుకునేందుకు బయటకు పరుగులు తీసేందుకు ప్రయత్నించారు. అయితే భవనంలోని హాళ్లు, కారిడార్లు ఇరుకుగా ఉండటంతో ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రజలు బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో పలువురు మంటల్లో చిక్కుకుపోయారు.
రోడ్లపై మృతదేహాలు
మంటల నుంచి బయటపడిన కొందరు, లోపల చిక్కుకున్న వారికి సాయం చేసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. భవనం నుంచి బయటకు వచ్చిన వారిలో కొందరు గాయాలతో కనిపించగా, పలువురి మృతదేహాలు రోడ్డు పక్కన కనిపించాయి. లింగ్వాలా మేయర్ నార్బర్ట్ ముషింగా వెల్లడించిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు 22 మంది మరణించినట్లు తాత్కాలికంగా గుర్తించారు. అయితే సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

# బద్దలైన అగ్నిపర్వతం

(మొదటి పేజీ తరువాయి)
సుండా జలసంధిలోని అనక్ క్రాకటౌ అగ్నిపర్వతం ఆదివారం తెల్లవారుజామున భారీగా విస్ఫోటనం చెందింది. అగ్నిపర్వతం నుంచి వెలువడిన దట్టమైన పొగ, బూడిద ఆకాశాన్ని కమ్మేశాయి. బూడిద మేఘాలు ఏకంగా 50 వేల అడుగుల ఎత్తుకు ఎగసిపడటంతో జకార్తా సహా పలు ప్రాంతాలపై ప్రభావం పడింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విమాన రాకపోకలపై ఆంక్షలు విధించారు.ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ ప్రకారం, అనక్ క్రాకటౌ అగ్నిపర్వతం శుక్రవారం నుంచే క్రియాశీలత సంకేతాలను చూపించింది. ఆదివారం తెల్లవారుజామున 3.53 గంటలకు సుమారు 30 సెకన్ల పాటు విస్ఫోటనం సంభవించింది. అగ్నిపర్వతం వద్ద లావా జ్వాలలు ఎగసిపడుతున్న దృశ్యాలను అక్కడ ఏర్పాటు చేసిన క్లోజ్డ్- సర్క్యూట్ కెమెరాలు రికార్డు చేశాయి. విస్ఫోటనం తీవ్రంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ప్రజలను పెద్దఎత్తున తరలించాల్సిన పరిస్థితి కూడా ఏర్పడలేదు. అగ్నిపర్వతానికి సమీపంలోని జనావాసాలు 16 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉండటంతో తక్షణ ముప్పు తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# అప్పు కడుతూనే సంక్షేమ పథకాలు

● మంత్రి శ్రీధర్‌బాబు

**టి మీడియా, సెప్టెంబర్ 6, హైదరాబాద్ బ్యూరో:**
బీఆర్‌ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు ప్రజాధనతో జీతాలు తీసుకొని అసెంబ్లీ సమావేశాలకు రాకపోవడమేంటని కాంగ్రెస్ మండిపడింది. కేసీఆర్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయలని డిమాండ్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్?కుమార్?గౌడ్ ?ఆధ్వర్యంలో ఇందిరా పార్కు దగ్గర మహాధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మహేశ్?కుమార్?గౌడ్?తో పాటు, బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.



డేట్?, టైమ్? చెబితే చర్చకు సిద్ధం : గత పదేళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మంత్రులు పొన్నం, శ్రీధర్?బాబు విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యిరోజుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రతిపక్షనేత గౌరవం కాపాడతామని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలన వైఫల్యాలను, కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చర్చించేందుకు తాము సిద్ధమేనని డేట్, ప్లేస్, టైమ్ చెప్పాలని కేసీఆర్?కు మహేశ్?కుమార్?గౌడ్? సవాల్? విసిరారు.
చదివితేనే సరిపోదు సంస్కారముండాలి : సొంతిల్లు కట్టుకోవాలనే పేదల కల బీఆర్?ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు నెరవేరలేదని పీసీసీ చీఫ్? మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఇప్పుడు తాము ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతిపేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్య, వైద్యరంగాన్ని బలోపేతం చేస్తున్నామన్న మహేశ్‌కుమార్‌గౌడ్, ఉన్నత చదువులు చదివితే సరిపోదని, సంస్కారం కూడా ఉండాలనేది కేటీఆర్ గ్రహించాలని హితవు పలికారు.
నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ప్రజలు పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నారన్నారు. కానీ తెలంగాణ వచ్చాక నిధులు, నియామకాలు కేవలం కేసీఆర్ కుటుంబానికే దక్కాయని మహేశ్‌కుమార్‌గౌడ్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు.
రైతుబంధు ఇచ్చి మిగతావి రద్దు చేశారు : రెండున్నరేళ్లలోనే రైతుల ఖాతాల్లో రూ.1.60 లక్షల కోట్లు జమచేశామని, మళ్లీ ఎన్నికలకు వెళ్లేలోపు ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేస్తామని మంత్రి శ్రీధర్?బాబు స్పష్టం చేశారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని తమకు అప్పగించారన్నారు. అసలు, వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా గ్రూప్-1 నియామకాలు జరగలేదన్నారు. ఒక్క రైతుబంధు ఇచ్చి అన్నదాతలకు మిగతా స్కీములన్నీ రద్దు చేశారని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని ఐటీ మంత్రి తెలిపారు.కేసీఆర్? అసెంబ్లీకి రావాలి : పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ సభకు వచ్చి వారి అనుభవాన్ని పంచుకోవాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. నేతలతో రోడ్లపై మాట్లాడించటం కాదు, సభకు వస్తే సమాధానం చెప్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జవాబుదారీతనంతో పని చేస్తోందని ఐటీ మంత్రి వ్యాఖ్యానించారు. విపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే ఉచిత ప్రయాణం చేస్తున్నారా? అంటూ ధ్వజమెత్తారు. పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పదేళ్ల పాటు పేదలకు రేషన్‌కార్డు కూడా ఇవ్వని పాలన సాగిందని ఐటీ మంత్రి ఆరోపించారు.
“కాంగ్రెస్?ను 420 అంటూ బీఆర్?ఎస్ ఆరోపిస్తోంది. రెండు పర్యాయాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. వాళ్లే 420 ప్లస్ 420 ‘డబుల్? ఫోర్? ట్వంటీ’. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలే గడిచింది. మేం చేసేది చూసి ఓర్వలేకపోతున్నారు. కానీ ఇప్పటికీ కేసీఆర్? అసెంబ్లీకి రావాలని కోరుతున్నాం. వారి పదేళ్ల అనుభవంతో రాష్ట్రాభివృద్ధికి తగిన సూచనలు చేయాలి. ప్రజలకు మేలు చేకూర్చే అంశాన్ని ఎవరిచ్చినా స్వీకరిస్తామని ముఖ్యమంత్రి కూడా ఎన్నో సార్లు చెప్పారు” - మంత్రి శ్రీధర్?బాబు
తన? అనుభవం పంచుకోవాలి కదా? : పేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మరో మంత్రి పొన్నం ప్రభాకర్? వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేత కేసీఆర్? వెయ్యి రోజులుగా అసెంబ్లీకి రావట్లేదన్నారు. ప్రభుత్వం నుంచి జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి రాకపోవటం సరైనదేనా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి వచ్చి తన అనుభవాన్ని సభలో పంచుకోవచ్చు కదా? అంటూ మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలకు రాష్ట్రంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

# దిల్లీలో కుప్పకూలిన హాస్టల్ భవనం



● ఐదుగురు మృతి

● శిథిలాల కింద పలువురు

**టీమీడియా, న్యూఢిల్లీ :**
దేశ రాజధానిలో ఘోర విషాదం జరిగింది. దిల్లీ యూనివర్సిటీ సౌత్? క్యాంపస్? సమీపంలోని సత్య నికేతన్?లో ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఇందులో బాలుర పీజీ వసతి గృహం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. భవన శిథిలాల కింద పలువురు విదార్థులు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారు, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.
పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బేస్‌మెంట్‌తో పాటు ఐదు అంతస్తులు ఉన్న ఈ భవనం సుమారు 50 ఏళ్ల క్రితం నాటిది. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఒక్కసారిగా భవనం కుప్పకూలింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో బేస్‌మెంట్‌లో నీరు చేరి పునాది బలహీనపడటంతోనే భవనం కూలిపోయి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. భవనం కూలిన వెంటనే దిల్లీ పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్, దిల్లీ ఫైర్ సర్వీస్, డీడీఎంఏ బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అగ్నిమాపక వాహనాలు, క్యాట్స్ అంబులెన్సులను రంగంలోకి దించారు.
రెస్క్యూ బృందాలు శిథిలాలను తొలగిస్తూ బాధితుల కోసం గాలింపు చేపట్టాయి. ఇప్పటివరకు 8 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు ఆస్పత్రికి తరలించే సమయానికే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెస్క్యూ చర్యల్లో గాయపడిన ఓ సిబ్బందికి చికిత్స అందించి డిశ్చార్జి చేశారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు.
విద్యార్థులతో నిండే ప్రాంతం
సత్య నికేతన్ ప్రాంతంలో ఇరుకైన వీధుల వెంట అనేక పీజీ వసతులు, హోటళ్లు, తినుబండారాల దుకాణాలు ఉన్నాయి. దిల్లీ యూనివర్సిటీకి చెందిన పలు కళాశాలలు సమీపంలోనే ఉండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ నివసిస్తుంటారు. స్థానిక దిల్లీ పోలీసు సిబ్బంది రాజెన్ ఛెత్రి తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనంలో సుమారు 15 గదులు ఉండేవి. ఒక్కో గదిలో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ఉండేవారు. కేరళ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఇక్కడ ఉండేవారని తెలిపారు. మోతీలాల్ నెహ్రూ కాలేజ్, ఆత్మారామ్ సనాతన్ ధర్మ కాలేజ్, శ్రీ వెంకటేశ్వర కాలేజీల్లో చదివే విద్యార్థులు ఈ పీజీలో ఉండేవారని, ఒక్కో బెడ్‌కు సుమారు రూ.12 వేల వరకు అద్దె చెల్లించేవారని చెప్పారు.
ఘటనాస్థలికి సీఎం, ఎల్‌జీ
ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, లెఫ్టినెంట్ గవర్నర్ తారన్‌జీత్ సింగ్ సంధు, పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఎంపీ బాన్సురీ స్వరాజ్ ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న భవనాన్ని ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. దిల్లీ సీఎంతో పాటు పోలీస్ కమిషనర్, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ జనరల్‌తో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా తన గోవా పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.
భవన యజమాని కోసం గాలింపు
‘హాస్టల్ డేజ్’ పేరుతో ఈ భవనంలో పీజీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భవనం యజమాని గురుగ్రామ్‌లో ఉంటున్నట్లు వెల్లడించారు. ఘటనపై ఎఫ్‌ఐఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. భవనం యజమాని ఆచూకీ కోసం ఏడు నుంచి ఎనిమిది ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నిర్మాణ నాణ్యత, భవనం నిర్వహణ, బేస్‌మెంట్‌లో జరుగుతున్న పనులు తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.
స్పందించిన కాంగ్రెస్
ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గాయపడిన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని కోరారు. ఈ కష్ట సమయంలో బాధితులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. కళాశాలలు, విశ్వవిద్యాయాల్లో మంచి హాస్టళ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇలాంటి పరిస్థితుల్లో నివసించాల్సి వస్తోందని అన్నారు. ప్రతివిద్యార్థి ప్రాణం అమూల్యమైనది, రక్షణ కల్పించాలని ఎక్స్?లో పోస్ట్ చేశారు.

## 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం

● కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**టీమీడియా, న్యూఢిల్లీ :**
డ్రగ్స్ రహిత భారత్‌తోనే ‘వికసిత్ భారత్’ కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు.



“2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్? భారత్?ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్? (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది” అని అమిత్? షా అన్నారు.
పక్కా ప్లాన్?తో డ్రగ్స్ నివారణ
2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్?వర్క్?ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్?ఫోర్స్?లను (ఏఎన్?టీఎఫ్?) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్?ను పునర్వ్యవస్థీకరించి, దాని సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్? షా చెప్పారు.
“మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్?, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్?కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్?లైన్?ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్?ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది” అని అమిత్? షా స్పష్టం చేశారు.
మా పాలనలో కశ్మీర్? ప్రశాంతం!
ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్? 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్?లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.
నక్సలిజం ఇప్పుడు గతమైపోయింది!
ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని అమిత్? షా అన్నారు. “తిరుపతి నుంచి పశుపతినాథ్ వరకు ‘రెడ్ (మావోయిస్టు) కారిడార్?’ నిర్మించాలని కలలు కన్నవారు, నేడు ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలో చేరారు. ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాయి. అక్కడ 11వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచిపెట్టారు. మేము కన్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. మాదక ద్రవ్యాల ముప్పును కూడా అదే పద్ధతిలో ఎదుర్కొంటాం” అని అమిత్? షా స్పష్టం చేశారు.
పరారీలో ఉన్న నేరస్తులను వెనక్కి రప్పిస్తాం!
2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్?వర్క్?లను ధ్వంసం చేయడం, 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడమే కేంద్రం లక్ష్యమని అమిత్ షా చెప్పారు. మార్చి 2029 నాటికి 100 జాతీయ మరియు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం మరియు 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడం కేంద్రం లక్ష్యమని షా చెప్పారు. విదేశాల్లో దాక్కున్న, పరారీలో ఉన్న నేరస్తులను తిరిగి తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం మిషన్?-మోడ్ విధానంతో ముందుకు వెళ్తోందని అన్నారు. 2019 జులై నుంచి 2026 జులై మధ్య కాలంతో 36 దేశాల నుంచి 274 మంది మోస్ట్ వాంటెడ్? నేరస్థులను భారతదేశానికి తిరిగి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

# నేపాల్ వరద బాధితుల శిబిరాల్లో తల్లులకు కష్టాలు



### పసిపిల్లలకు పాలు, ఆహారం లేక అవస్థలు!

**టి మీడియా, సెప్టెంబర్ 6, డిల్లీ బ్యూరో:**
నేపాల్‌లో ఇటీవలి ఆకస్మిక జలప్రళయం వందలాది ప్రాణాల్ని బలితీసుకోవడమే కాకుండా వేలాది మంది ఆచూకీ గల్లంతయ్యేలా చేసింది. ఇదే సమయంలో వేలాదిగా ఇళ్లు కూడా ధ్వంసమయ్యాయి. దీంతో ఎందరో నిరాశ్రయులుగా మిగిలారు. వీరు ఇప్పుడు శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. అయితే ఇక్కడ ప్రధానంగా ఇళ్లను కోల్పోవడమే ప్రధాన సమస్య కాదు. సహాయక శిబిరాల్లో తల్లులు, గర్భిణులు, పసిపిల్లలు పడుతున్న బాధ వర్ణణాతీతం. ముఖ్యంగా పసిపిల్లలకు బాలింతలు పాలు ఇచ్చేందుకు కూడా సరైన వసతి లేకపోవడం, పిల్లలకు ఆహారం అందుబాటులో లేకపోవడం, మరోవైపు గర్భిణులకు ఆస్పత్రులకు చేరుకోవడం చాలా కష్టంగా ఉంది. ఇప్పుడివే నేపాల్‌లో పెద్ద సంక్షోభంగా చెబుతున్నారు.

కాఠ్‌మాండూలోని సహాయక శిబిరాల్లో భాగంగా 33 ఏళ్ల వయసున్న శర్మిలా శ్రేష్ఠ తన పసిపాపతో కలిసి ఒక క్లాస్ రూంలో నేలమీదనే నిద్రిస్తోంది. వీరికి తోడు మరో ఏడాదిన్నర వయసున్న చిన్నారి కూడా ఉంది. ఈ పసి పిల్లలకు సరైన పౌష్టికాహారం అక్కడ శిబిరాల్లో అందుబాటులో లేదు. ఆకస్మిక వరదల భీభత్సంలోనే శర్మిల తొలుత తన పసిపాపను కోల్పోయారు. కొండలు గుట్టల్లోనే గంటల పాటు నడిచింది. 2-3 రోజులకు ఎట్టకేలకు తన కుమార్తెను కలుసుకోగలిగింది. అయినా ఇప్పుడు పిల్లలకు సరైన ఆహారం అందుబాటులో లేదని ఆవేదన చెందుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో తన చిన్నపిల్లలకు సరైన ఆహారం, వసతి మాత్రమే తాను కోరుకుంటున్నట్లు చెబుతున్నారు.

**పాలివ్వడమే చాలా కష్టంగా ఉంది!**

ఇక వరద ప్రభావిత ప్రాంతాల్లో పిల్లలకు పాలు ఇవ్వడానికి కూడా తల్లులకు పరిస్థితులు అనుకూలించట్లేదు. సహాయక శిబిరాల్లో వందలాది మంది ఒకేచోట ఉండటంతో నవజాత శిశువులకు పాలు ఇవ్వడం చాలా కష్టంగా మారుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు అక్కడే ఎక్కువ మంది జనం మధ్య ఉండటం కష్టంగా ఉందని, కొందరు సిగరెట్లు, మద్యం తాగుతుండటం వల్ల కూడా పిల్లలు పడుకోలేకపోతున్నారని చెబుతున్నారు. రసువా, ధాదింగ్, నువాకోట్ ఈ 3 జిల్లాల్లో దాదాపు 4 వేల మందికిపైగా గర్భిణులు ఉన్నట్లు ఐరాస విభాగం అంచనా వేసింది. వచ్చే నెలలో దాదాపు 5 వందల వరకు ప్రసవాలు జరగాల్సి ఉందని పేర్కొంది. మరోవైపు వరదల కారణంగా విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో ఆస్పత్రుల్లో వైద్యులు రోగులకు సరిగా చికిత్స కూడా అందించలేకపోతున్నారు. పూర్తి స్థాయిలో జనరేటర్లు కూడా అందుబాటులో లేవని త్రిశూలి జిల్లా ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక అవసరాలు ఉండే బాలింతలు, గర్భిణులు, పసిపిల్లలను వేరుగా ప్రత్యేక శిబిరాల్లో ఉంచాల్సిన అవసరం ఉందని సహాయక సిబ్బంది చెబుతున్నారు.

**10 రోజుల తర్వాత సజీవంగా 60 ఏళ్ల వృద్ధురాలు**

నేపాల్ వరదలు ఆగస్ట్ 26న సంభవించగా ఈ శనివారం రోజు 60 ఏళ్ల వృద్ధురాలు ఒకరు సజీవంగా బయటపడ్డారు. నువాకోట్ జిల్లా బెత్రావతికి చెందిన చండికా శ్రేష్ఠ వరద శిథిలాల్లో కూలిపోయిన 4 అంతస్థుల భవంతిలో పైఫ్లోర్‌లో కనిపించారు. ఇక్కడ ఆమెపై శిథిలాలు పడి ఉన్నాయి. శరీరం సగం మట్టిలో పూడిపోయి ఉండగా, తల మాత్రమే పైనికి ఉంది. సహాయక చర్యల్లో భాగమైన ఓ బృందం అటువైపు వెళ్లగా ఆమె మాటలు విని రక్షించారు. ఆర్మీ హెలికాప్టర్‌లో ఆమెను కాఠ్‌మాండూకు తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

# అందనంత దూరంలో మీరు



### అందుకే ప్రచారాలు అవసరం
### మోదీపై ఖర్గే విమర్శలు

**టీమీడియా, న్యూఢిల్లీ :**
ప్రధాని నరేంద్ర మోదీ 'యాంగ్రీ అంకుల్?' వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. దిల్లీ యూనివర్సిటిలోని శ్రీరామ్? కాలేజ్ ఆఫ్ కామర్స్ (ౕ=జజ)?లో మాట్లాడిన ప్రధాని మోదీ విద్య, ఉద్యోగాలు, యువజన సంక్షేమం గురించి మాట్లాడకుండా, దానిని రాజకీయ ప్రచారంగా మార్చేశారని ఎక్స్? వేదికగా మండిపడ్డారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై రాజకీయ ముద్రలు వేస్తున్నారని విమర్శించారు. విమర్శనాత్మక ప్రశ్నలను అణచివేయడానికి, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విపక్షాలను కించపరిచే విశేషణాలను వాడడం ఆయనకు అలవాటుగా మారిందని ఎక్స్? వేదికగా మండిపడ్డారు.

"ప్రధాని మోదీ- మీరు నిన్న దిల్లీ యూనివర్సిటీలోని ఎస్?ఆర్?సీసీని సందర్శించారు. దేశ యువత, విద్య, వారి భవిష్యత్తుపై మాట్లాడడానికి అది ఒక మంచి అవకాశం. కానీ మీరు యువత వేసే ప్రశ్నలను ఎదుర్కొనేందుకు బదులుగా, మీ ప్రసంగం కాస్త మరో రాజకీయ ప్రచారంగా మార్చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలను అణచివేయడానికి, సొంత వైఫల్యాలను దాచడానికి మీరు ప్రతిపక్షాలకు కొత్త విశేషణాలను సృష్టిస్తున్నారు. నారాజ్? ఫూఫా (కోపదారి మేనమామ), దిమాగీ నక్సల్?, అర్బన్ నక్సల్?, ఖాన్? మార్కెట్ గ్యాంగ్?, ఆందోళనజీవి, పరాన్నజీవి ఇలా చాలా విశేషణాలు మారుతూ ఉన్నప్పటికీ, మీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు మాత్రం మారడం లేదు."

– మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు

**ఈ సమస్యల గురించి మాట్లాడరేం!**

యువత రిపోర్ట్ కార్డులో పెరుగుతున్న నిరుద్యోగం, ఏళ్ల తరబడి పెండింగ్?లో ఉన్న ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్?లు, ఖరీదైన విద్య, తగ్గిపోతున్న స్కాలర్?షిప్? అవకాశాలు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి లాంటివి ఉన్నాయని ఖర్గే పేర్కొన్నారు. "మోదీ- మీరు అందనంత దూరంలో ఉన్నప్పుడే మీకు ప్రత్యేక పరిచయ కార్యక్రమం అవసరం అవుతుంది. మోదీ తన రిపోర్టు కార్డు చూపించారు. దేశ యువత కూడా తన రిపోర్టు కార్డుతో సిద్ధంగా ఉంది. ఆ రిపోర్టు కార్డులో నిరుద్యోగం, ఏళ్ల తరబడి నిలిచిపోయిన ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్?లతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులు, రోజురోజుకూ ఖరీదు అవుతున్న విద్య, తగ్గిపోతున్న స్కాలర్?షిప్? అవకాశాలు, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి మొదలైనవి ఉన్నాయి. అందుకే విద్యార్థుల గొంతుక వినండి. సమస్యను పక్కదారి పట్టించడం వల్ల అవి పరిష్కారం కావు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**యాంగ్రీ అంకుల్స్?**

శనివారం ప్రధాని మోదీ శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్? శతాబ్ది ఉత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించేవారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారిని 'యాంగ్రీ అంకుల్స్?' అని అభివర్ణించారు.

# గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భూమి పూజ



**టి మీడియా, సెప్టెంబర్ 6, భద్రాచలం:**
వచ్చే ఏడాది 2027 జూన్ – జులై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.

గోదావరి పుష్కరాల కోసం భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గడిచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంకు విచ్చేసి భక్తుల కొరకు ఈ డార్మెటరీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతం వద్ద దేవాదాయ – ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ 1.50 కోట్ల వ్యయంతో "డార్మెంటరీ జి ప్లస్ వన్ భవన్ " నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు.

గోదావరి పరివాహక ప్రాంతాలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని తెలిపారు. భక్తులకు కనీస వసతులను కల్పించే ఉద్దేశం లో భాగంగా వారి వసతి కొరకు దేవాదాయ శాఖ తరపున ఈ డార్మెటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం ఈ పుష్కర పనులపై నిర్వహిస్తామని అధికారులు ఇది గమనించి పనిచేయాలని తెలిపారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ అధికారులు, త్రాగునీటి సరఫరా ను ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ అధికారులు, రోడ్డు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్వహించి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రారంభించిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఏడు జిల్లాలో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈ.ఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత,వార్డు సభ్యులు రమణ,కారం దుర్గారావు,వాణి తదితరులు పాల్గొన్నారు.

# మారెళ్ళపాడు లిఫ్టులో గోదావరి పరవళ్లు



### ట్రయిల్ రన్ విజయవంతం

**టి మీడియా, సెప్టెంబర్ 6,భద్రాద్రి కొత్తగూడెం:**
మణుగూరు, అశ్వాపురం మండలాల రైతుల కళ్లలో దశాబ్దాలుగా మెరుస్తున్న ఆశ నేడు సాకారమైంది. వానలు సరిగా కురవక, భూగర్భ జలాలు అడుగంటి బీడుగా మారిన భూములకు గోదావరి తల్లి నీరు అందించాలన్న రైతన్నల చిరకాల వాంఛ మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రూపంలో నెరవేరింది. ఈ పథకం ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి కావడంతో మణుగూరు, అశ్వాపురం మండలాల పరిధిలోని 16 వేల ఎకరాలకుపైగా ఆయకట్టుకు ఇక సాగునీటికి కొదవ ఉండదన్న భరోసా లభించింది.



**మంత్రి తుమ్మల కృషి ఫలించింది**

సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాటి నుంచే ఈ ప్రాంత రైతుల గోడు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తుమ్మలచెరువుతో పాటు అశ్వాపురం మండలాన్ని సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో మారెళ్ళపాడు ప్రాజెక్టు ప్రతిపాదనలకు ప్రాణం పోశారు. మొదటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడే అంచనాలు రూపొందించి, రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిపాదనలకు మంజూరు తెప్పించారు. అప్పటి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శంకుస్థాపన చేసినా, ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు మూలనపడుతుందేమోనని రైతులు ఆందోళన చెందారు. అయితే రైతు పక్షపాతిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి కావడంతో పరిస్థితి మారింది. ఒకటికి పదిసార్లు ప్రాజెక్టును సందర్శించి, అధికారులను పరుగులు పెట్టించి పనులు పూర్తి చేయించారు.

**ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణ**

పనులు గడువులోగా పూర్తయ్యేలా చూడాలంటూ మంత్రి తుమ్మల.. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు బాధ్యత అప్పగించారు. ఆగస్టు నెలాఖరుకల్లా తుమ్మలచెరువుకు నీళ్లు అందించి తీరాలన్న మంత్రి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దాదాపు 20 రోజులపాటు రేయింబవళ్లు ప్రాజెక్టు వద్దే మకాం వేసి పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఫలితంగా నిర్ణీత గడువులోగానే ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది.

**రైతుల్లో ఆనందోత్సాహాలు**

దశాబ్దాల కల నెరవేరడంతో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పనులను సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఇంకా సాగునీరు అందని ఆయకట్టు రైతులను ఆదుకోవాలని రైతుల తరఫున పినపాక నియోజకవర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తుమ్మల వీరాభిమాని కోలేటి భవానీశంకర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు.

**ప్రాజెక్టు ముఖచిత్రం**

మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని సుమారు 16,180 ఎకరాలకు సాగునీరు అందనుంది. రూ.113.17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకంలో మెయిన్ కెనాల్ పొడవు 9.850 కి.మీ. ఉండగా, తొలిదశలో 7 వేల ఎకరాలకు నీరందించే ఏర్పాట్లు చేశారు. సీతారామ మెయిన్ కెనాల్ నుంచి ఎత్తిపోతల ద్వారా ఈ నీటిని అందిస్తారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర పర్యవేక్షణతో ప్రాజెక్టు తుది రూపు సంతరించుకుంది.

# పోర్టులో రెచ్చిపోతున్న మాఫియా



**టీ మీడియా సెప్టెంబర్ 6 విశాఖపట్నం**

విశాఖపట్నం పోర్టులో దొంగల మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోతోంది. సీసీటీవీ కెమెరాలు, అధునాతన టెక్నాలజీ పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఈ ఘటనలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించడం లేదు. ఓడల ద్వారా దిగుమతి అయ్యే బొగ్గు, మాంగనీస్, ఇనుప ఖనిజం, చమురు వంటి సరకులను దొంగిలించి, బ్లాక్ మార్కెట్‌లో భారీ లాభాలకు అమ్ముతున్నారు. పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో బెర్త్‌లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించినప్పటి నుంచి ఈ మాఫియా మరింతగా రెచ్చిపోతోంది. ఇలాంటి ఘటనలు పోర్టులో గతంలోనూ, ఇటీవల కూడా వెలుగులోకి వచ్చాయి.ఇటీవల ఒక ఘటన వెలుగులోకి వచ్చింది

ఈ ఏడాది ఫిబ్రవరిలో 'ఎమ్?వీటీ ప్రైమ్' అనే ఓడ ద్వారా 26,400 మెట్రిక్ టన్నుల మాంగనీస్ దిగుమతి అయింది. ఆయా కంపెనీలకు రవాణా చేసే ముందు ఈ సరకును ఓడ నుంచి పోర్టు బెర్త్‌లోని 'ఎస్4 ఏరియా ప్లాట్'కు తరలించారు. ఈ ప్రక్రియ ఆగస్టు 15 వరకు కొనసాగింది. కొంతమంది సూపర్‌వైజర్లు, భద్రతా సిబ్బందితో కుమ్మక్కైన ఒక ముఠా 1,085 మెట్రిక్ టన్నుల మాంగనీస్‌ను దారి మళ్లించింది. దొంగిలించిన సరకు విలువ రూ.2.50 కోట్లుగా అంచనా వేశారు. 'మెరైన్ మార్వెల్స్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు ఈ అక్రమ కార్యకలాపంపై ఈ నెల 2వ తేదీన హార్బర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వివిధ రకాల మోసపు పద్ధతులు

పది లారీలు చట్టబద్ధమైన గ్రహీత కంపెనీకి చేరడానికి పోర్టు నుంచి బయలుదేరితే మరో పది లారీలను అక్రమ లాభం కోసం బహిరంగ బ్లాక్ మార్కెట్‌కు మళ్లిస్తారు. కొంతమంది బ్లాక్–మార్కెట్ కొనుగోలుదారులు రాష్ట్ర జీఎస్టీని కూడా చెల్లించి సరకులను క్లియర్ చేయడానికి వాటిని రవాణా చేయడానికి సంబంధిత పత్రాలను సమర్పిస్తారు. అసలు యజమానికి డెలివరీ చేసిన సరకు, రికార్డు చేసిన బరువును తారుమారు చేయడానికి బొగ్గుతో పాటు కొన్ని ఖనిజాలను కూడా నీటితో తడుపుతారు. బరువులో వ్యత్యాసాలకు తరచుగా హ్యాండ్లింగ్ సమయంలో ఒలికిపోవడం కారణమని ఆపాదిస్తారు. ప్రత్యామ్నాయంగా ఈ మాఫియా గ్రహీత కంపెనీ ప్రతినిధులతో కుమ్మక్కై, పూర్తి సరకు వచ్చినట్లు పోర్టులో రికార్డులను తారుమారు చేస్తుంది. కానీ వాస్తవానికి సరకులోని కొంత భాగాన్ని వేరే చోటికి మళ్లిస్తుంది.

చూసీచూడనట్లు వ్యవహరించడం

విశాఖపట్నం పోర్టులో అంతర నౌకాశ్రయంలో 18 బెర్త్‌లు, బాహ్య నౌకాశ్రయంలో 6 బెర్త్‌లు ఉన్నాయి. సాధారణ సరకు రవాణా బెర్త్‌ల నిర్వహణను పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు. పోర్టుకు వచ్చే వివిధ రకాల బొగ్గు, ముడి ఖనిజాలను బెర్త్‌ల సమీపంలోని నిర్దేశిత ప్రాంతాలలో దించుతారు. అక్కడి నుంచి ఆ సరకును నేరుగా ట్రక్కుల ద్వారా రవాణా చేస్తారు లేదా తరలించే ముందు కేటాయించిన ప్లాట్లలో నిల్వ చేస్తారు. సరకును దించిన తర్వాత మాఫియా పీపీపీని నిర్వహిస్తున్న సంస్థకు చెందిన కొంతమంది పర్యవేక్షకులు భద్రతా సిబ్బందితో సంప్రదింపులు జరుపుతారు. రవాణా సమయంలో జరిగే తనిఖీలను లేదా దొంగతనం జరిగే అవకాశాలను చూసీచూడనట్లు వదిలేయడానికి హార్బర్ పోలీస్ స్టేషన్‌లోని వ్యక్తులకు నెలవారీ లంచాలు చెల్లిస్తున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి.

సంబంధాలను స్థాపించడం

పీపీపీ నమూనా కింద సాధారణ కార్గో బెర్త్‌లను నిర్వహించే బాధ్యత గల కొంతమంది వ్యక్తులకు ఈ మాఫియాతో సంబంధాలు ఉన్నాయని కూడా ఆరోపణలు ఉన్నాయి. సరకులను దుర్వినియోగం చేసి ఆ తర్వాత రవాణా లేదా నిర్వహణ సమయంలో నష్టం జరిగిందని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేసి ఆ విషయం నుంచి చేతులు దులుపుకోవడం సర్వసాధారణమైపోయింది. ఇటీవల బొగ్గు, ఇతర ఖనిజాల అక్రమ రవాణాకు సంబంధించి వర్గ ఘర్షణలు, శారీరక దాడులకు సంబంధించిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. గత సంవత్సరం బొగ్గు సరఫరా వివాదం కారణంగా ఉద్యోగం నుంచి తొలగించిన కానిస్టేబుల్, వేరొకరికి చెందిన ఆయుధంతో కాల్పులు జరిపాడు. ఇవన్నీ పోలీసులకు, మాఫియాకు మధ్య సంబంధాలు ఉన్నాయని స్పష్టంగా సూచిస్తున్నాయి.

# ప్రజాక్షేమమే ప్రభుత్వ పరమావధి



**వాసం శ్రీకాంత్**

**టీ మీడియా ,సెప్టెంబర్ 6ఆళ్లపల్లి**

ఆళ్లపల్లి మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజా పాలన ముగిసిన సందర్భంగా సంబరాలు అంబరాన్నంటాయి. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నల ఆదేశాల మేరకు ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ?మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల ఇందు కుమార్ల అధ్యక్షతన జరిగిన ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఆరు గ్యారంటీల ప్రాతిపదికగా ప్రజాక్షేమమే పరమావధిగా పరిపాలిస్తోందని కొనియాడారు. బి.ఆర్.ఎస్ తప్ప రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని విమర్శించారు. ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం నెరవేర్చే వరకు విశ్రమించదని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ స్థానిక నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పామాయిల్ రసాయనాలతో పనీర్ తయారీ



**వెలుగులోకి షాకింగ్ విషయాలు**

**టీ మీడియా స్టెంబర్ 6 హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ నగర వ్యాప్తంగా కొన్ని డెయిరీల్లో కృత్రిమ పనీర్?ను తయారు చేస్తున్నారు. దీన్ని పలు రెస్టారెంట్లు, హోటళ్లు, స్ట్రీట్? సైడ్? ఫుడ్ సెంటర్లకు సరఫరా చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఆహార కల్తీపై కొరడా ఝళిపిస్తున్న టీజీసేఫ్? నగర3లో 14 పనీరు, డెయిరీ కేంద్రాలపై దాడులు నిర్వహించింది. శనివారం తెలంగాణ ఫుడ్‌సేఫ్టీ విభాగం, తెలంగాణ స్టేట్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్(టీజీ సేఫ్) ఎన్‌ఫోర్సుమెంట్ విభాగానికి చెందిన 12 ప్రత్యేక బృందాలు, పోలీసులతో సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అపరిశుభ్రత పరిసరాలతోపాటు కల్తీ నూనె, ఇతర రసాయనాలను గుర్తించారు. సహజ పనీర్ పేరుతో తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు.

476 కేజీల గ్లిజరాల్ మోనోస్టియరేట్ స్వాధీనం

టీజీ–సేఫ్ తనిఖీల్లో రూ.7.19 లక్షల విలువైన టన్ను లూజ్ పామాయిల్, 476 కేజీల గ్లిజరాల్ మోనోస్టియరేట్ (కృత్రిమ పనీర్ తయారీకి వాడేటువంటి రసాయనం), 150 కేజీల పాలపొడి (నాణ్యత లేనిది)ని సీజ్ చేశారు. జీడిమెట్లలోని యశోద డెయిరీ, రామ్‌దేవ్ డెయిరీ, గగన్‌పహాడ్‌లోని లక్ష్మీఫుడ్స్?తోపాటు మైలార్‌దేవ్‌పల్లిలో ధనలక్ష్మి డెయిరీ, ఇబ్రహీంపట్నంలోని మానస డెయిరీ, ఖానాపూర్ శ్రీ మహాలక్ష్మి డెయిరీ, నాదర్‌గుల్ గీతా డెయిరీ, హయత్‌నగర్‌లోని అనిత డెయిరీ, నార్ముల్ డెయిరీ, బహదూర్‌పుర శక్తి ట్రేడర్స్, హుస్సేని ఆలం కరాముంగి ట్రేడర్స్, ఇబ్రహీంపట్నంలోని తిరుమల డెయిరీ, ముచ్చింతల్‌లోని వి.కె.డెయిరీ, అల్వాల్‌లోని నటరాజ్ మిల్క్ ప్రొడక్ట్‌పై అధికారులు దాడులు నిర్వహించారు. తయారీ కేంద్రాల వద్ద ఈగలు, బొద్దింకలు స్వైర విహారంతోపాటు మురుగునీరు నిలిచిపోయి పరిసరాలు దారుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. నోటీసులు ఇచ్చి చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. కృత్రిమ పనీర్ (అనలాగ్)తో ఆరోగ్యానికి ముప్పు తప్పదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నిషేధిత భూముల అక్రమ రిజిస్ట్రేషన్



**సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్**

**టీ మీడియా సెప్టెంబర్ 6హైదరాబాద్ బ్యూరో**

నిషేధిత భూముల విషయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో 22ఏ జాబితాలో జరిగిన తప్పులను ప్రభుత్వం సరి చేస్తోంది. పొరపాట్లు ఎక్కడ ఎలా జరిగాయో తేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నిజామాబాద్ జిల్లాలోని కొందరు రెవెన్యూ అధికారులు మాత్రం నిషేధిత భూములకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. కాసుల కక్కుర్తితో ప్రభుత్వ స్థలాలు కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు. తాజాగా అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో ఓ సబ్ రిజిస్ట్రార్ అరెస్టు కావటం అధికారుల అవినీతికి అద్దం పడుతోంది.నిషేధిత భూముల జాబితాలో నెలకొన్న చిక్కులను తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. గతంలో జరిగిన తప్పిదాలను క్షేత్రస్థాయిలో సరిదిద్దుతోంది. రాష్ట్రంలోని మండలాల్లో రెవెన్యూ యంత్రాంగం ఇదే పనిలో నిమగ్నమయ్యారు. నిజామాబాద్‌లోని అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా నిషేధిత భూములకు రిజిస్ట్రేషన్లు చేయించడం విమర్శలకు దారి తీస్తోంది. గతంలో నిజామాబాద్?లో పని చేసి ప్రస్తుతం మహబూబ్?నగర్?లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో అరెస్టు కావడం చర్చనీయాంశమవుతోంది.

సబ్? రిజిస్ట్రార్? సహకారంతో రిజిస్ట్రేషన్

నిజామాబాద్ నార్త్ మండలంలోని అర్సపల్లి, సారంగాపూర్, కంఠేశ్వర్ ప్రాంతాల్లో ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములు ఉన్నాయి. అర్సపల్లి శివారు ప్రాంతంలోని సర్వే నంబరు 169/3లో ఉన్న ఎకరం భూమి ప్రభుత్వానిది కావడంతో నిషేధిత జాబితాలో చేర్చారు. ఈ భూమిలోని 4 ప్లాట్లను 2023లో అప్పటి సబ్ రిజిస్ట్రార్ ఖుద్సియా బాదర్ సహకారంతో నలుగురు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై ఫిర్యాదు అందడంతో అధికారులు విచారణ చేపట్టి సబ్ రిజిస్ట్రార్ తెలిసే రిజిస్ట్రేషన్ చేశారని తేల్చారు. మూడేళ్ల క్రితమే ముగ్గురిపై కేసు నమోదు కాగా, తాజాగా సబ్ రిజిస్ట్రార్?ను అరెస్టు చేసి రిమాండ్?కు తరలించారు.

జోరుగా అక్రమ రిజిస్ట్రేషన్లు

గోదావరి పరీవాహక ప్రాంతాల్లో నిషేధిత భూములకు అక్రమ రిజిస్ట్రేషన్లు జోరుగా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నందిపేట, ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ , ముప్కాల్ మండలాల్లో ముంపు బాధితులకు ప్రభుత్వం వ్యవసాయ భూములు పంపిణీ చేసి డీ1 పట్టాలిచ్చింది. నిబంధనల ప్రకారం వీటిపై క్రయవిక్రయాలు నిషేధం. అయినా కొందరు ఉన్నతాధికారులు ఇష్టానుసారంగా నిరభ్యంతర పత్రాలు జారీ చేయడంతో పట్టా భూములుగా రూపాంతరం చెందుతున్నాయి. కమ్మర్?పల్లి, మెండోరా, నందిపేట్ మండలాల్లో నిషేధిత భూములకు చేసిన రిజిస్ట్రేషన్లకు సంబంధించి పది వరకు ఫిర్యాదులు అందాయి. గత మూడేళ్ల అక్రమ రిజిస్ట్రేషన్ల వివరాలు త్వరలోనే బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



**టీ మీడియా, సెప్టెంబర్ 06 పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని మహా భూపాల్ రంగ సముద్రం చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం నీటిపై తేలియాడుతూ కనిపించింది అటుగా వెళు తున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు మృదేహాన్ని బయటకు తీయించి పరిశీలిస్తున్నారు ప్రమాదవశాత్తు జరిగిందా అనే అంశంపై వివరాలు సేకరిస్తున్న పోలీసులు మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది

# మేదరి సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



**టీ మీడియా,సెప్టెంబర్06,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామంలో మేదరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు కుటుంబసభ్యులతో కలిసి వనభోజన కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు.ఉదయం నుంచే కవిత కాలేజ్ మామిడి తోట కార్యక్రమ ప్రాంగణానికి సభ్యులు చేరుకుని పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు.సంఘ సభ్యుల మధ్య స్నేహభావం,ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయత పెంపొందించేందుకు వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు,యువత కోసం సరదా కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రాంగణంలో సందడి నెలకొంది.అనంతరం సంఘ సభ్యులంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.మేదరి సంఘం అభివృద్ధి,సభ్యుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ అందరి సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు,పోతు శ్రీరాములు,పోతు రవి,ముద్దమూరు లక్ష్మీనారాయణ, రాంబాబు, మహిళలు,యువకులు,చిన్నారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు



## ● పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు

**టీ మీడియా , సెప్టెంబర్ 6 , తిరుమల** తిరుమలలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని, వాహన సేవలను తిలకించేలా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ సీవీఎస్‌వో మురళీకృష్ణ తెలిపారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల నాలుగు మాడ వీధులతో పాటు, భక్తులు రద్దీగా ఉండే ఇతర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీవీఎస్‌వో మాట్లాడుతూ గత బ్రహ్మోత్సవాల అనుభవాలను, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత పటిష్ఠమైన వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తారని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తుమన్నామన్నారు

**ధ్వజారోహణం రోజున సీఎం పర్యటన**

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్? 15న ధ్వజారోహణం సేవ జరగనుంది. ఆ రోజున సీఎం చంద్రబాబు తిరుమలకు విచ్చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక బందోబస్తుతో పాటు అవసరమైన చోట్ల బ్యారికేడింగ్‌ను నిర్మిస్తున్నారు. అలాగే భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వివరించారు.

**గరుడసేవకుభారీ ఏర్పాట్లు**

సెప్టెంబర్ 19న గరుడసేవకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. అందువల్ల తిరుమల, తిరుపతిలోని పార్కింగ్ ప్రాంతాలను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సీవీఎస్వో తెలిపారు. వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ట్రాఫిక్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. అలాగే, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు సులభంగా మార్గనిర్దేశం చేసేందుకు తిరుమల, తిరుపతి ప్రధాన కూడళ్లలో వివిధ భాషల్లో సైన్ బోర్డులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రణాళికాబద్ధంగా పటిష్ఠ బందోబస్తు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. భక్తుల భద్రతతో పాటు క్రైమ్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, ఫైర్, ఫారెస్టు, ఇంటెలిజెన్స్, ఆర్టీసీ, రైల్వే తదితర శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాల సమయంలో భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

**బ్రహ్మోత్సవాల షెడ్యూల్**

ఈ ఏడాది అధిక మాసం కారణంగా తిరుమలలో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో పరవశింపజేయనున్నాయి. ఇందుకు సంబంధించి టీటీడీ అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. సెప్టెంబరు 15 నుంచి 23వ తేదీ వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబరు 14వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 నుంచి 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహించనున్నారు.

# శిరీష హత్యను నిరసిస్తూ కొవ్వొత్తులర్యాలీ




**టీ మీడియా,సెప్టెంబర్ 06,సింగరేణి(కారేపల్లి):** ఆదివాసి అడపడుచు ఊకె శిరీష పై అత్యాచారం,హత్య చేసిన దోషులను శిక్షించాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనికోరుతూ ఆదివారం కారేపల్లి శ్రీ వెంకటసాయినగర్ లో కొవ్వొత్తులర్యాలీ నిర్వహించారు.శిరీష చిత్రపటం ఎదుట కొవ్వొత్తులువెలిగించి ఆత్మకుశాంతి కలగకాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో ఆదివాసి నాయకులు జోగరామా రావు,ఈసం భాస్కర్,సమ్మయ్య,శంకర్, వెంకన్న, ప్రవీణ్,రవి,సునీల్,కృష్ణ కాంత్,ంవరాదేవి,లక్ష్మి, ఈశ్వరి,అన్నపూర్ణ,రమణ,అనూష,మమత తదితరులు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశపూర్వకంగా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం గోస పెడుతోందని, రాజకీయాల కోసం అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని విమర్శించారు. ప్రాజెక్టుల పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల దగ్గరకు వెళ్దామని, నియోజకవర్గాల పునర్విభజన కచ్చితంగా జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాల్లో ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలని ఆదేశించారు. సమావేశంలో తన గురించే ఎక్కువ మాట్లాడే ప్రయత్నం చేస్తారని, పట్టించుకోకూడదని పేర్కొన్నారు. ఉభయసభల్లో ఎండగట్టాలి అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని, శాసనసభ, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాలను ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలని, స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలు ఎండగట్టాలని, ఉభయసభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆదేశించారు. అసెంబ్లీలో ప్రజల అజెండానే బీఆర్ఎస్ అజెండాగా ఉండాలని వెల్లడించారు.

# 32 లక్షల మంది నుంచి నో రిప్లై



## ● విచారణ ఆశించిన స్థాయిలో లేదు 'సర్'

**టీ మీడియా సెప్టెంబర్ 6 , హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో 'సర్' విచారణ ప్రక్రియ ఆశించిన స్థాయిలో సాగటం లేదు. బీఎల్?వోలు ఓటర్లను నేరుగా కలిసి నోటీసులు ఇచ్చి అవగాహన కల్పించకపోవడమే ఈ సమస్యకు కారణమని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల 79 వేల మందికి నోటీసులు జారీ కాగా, 32 లక్షల మంది నుంచి సమాధానం రాలేదని అధికారులు చెబుతున్నారు. విచారణకు హాజరు కాని వారికి మరోసారి నోటీసులు ఇస్తున్నారు. ఓటరు తుది జాబితాలో పేరు ఉండాలంటే కచ్చితంగా నోటీసులకు సమాధానం ఇవ్వాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

నత్తనడకనసాగుతోన్నఎస్ఐఆర్‌విచారణ ప్రక్రియ తెలంగాణలో ఎస్ఐఆర్ విచారణ నత్తనడకన సాగుతోంది. నోటీసులు అందుకున్న వారు ఓటును ధ్రువీకరించుకునే డాక్యుమెంట్లతో విచారణకు సకాలంలో వెళ్లడం లేదు. బీఎల్?వోలు ఓటర్లను నేరుగా కలిసి నోటీసులు ఇచ్చి అవగాహన కల్పించకపోవడమే ఈ పరిస్థితికి కారణమనే వాదన వినిపిస్తోంది. ఎన్యూమరేషన్ ఫారాలు ఇచ్చే సమయంలో కనిపించిన గందరగోళమే ఇప్పుడూ కనిపిస్తోంది. నో మ్యాపింగ్, అనామలీస్ కేటగిరీల్లో 92 లక్షల 88 వేల 127 మందికి నోటీసులు జనరేట్ అయ్యాయి.

నోటీసులువచ్చినవారుహాజరుకావడం లేదు

రోజుకు 2 లక్షల 32 వేల నోటీసులు జారీ చేయాలని సీఈవో కార్యాలయం లక్ష్యం నిర్దేశించింది. వాటిని ఓటర్లకు ఇచ్చే బాధ్యతను బీఎల్?వోలకు అప్పగించారు. కొన్ని ప్రాంతాల్లో నోటీసులు ఇవ్వకపోయినా ఇచ్చినట్లు రికార్డుల్లో రాస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో 47 లక్షల 79 వేల మందికి నోటీసులు జారీ కాగా, 32 లక్షల మంది నుంచి సమాధానం రాలేదని అధికారులు చెబుతున్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు వచ్చి డాక్యుమెంట్లు సమర్పించటం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే బీఎల్?వోలు ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి నోటీసులు ఇవ్వకుండా ఫోన్ చేసి విచారణకు రావాలని చెప్పటంతోనే సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది.

# విజయ్ కాదు రాహుల్ గాంధీనే

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవమే. కానీ దేశవ్యాప్తంగా చూస్తే ఇండియా కూటమి కలిసికట్టుగానే ముందుకు సాగుతోంది. అదే వాస్తవం. అయితే ఇండియా కూటమిలోనే భాగమైన కేరళంలోని పార్టీ సీపీఐ(ఎం) తన తప్పుల నుంచి పాఠాలేం నేర్చుకోకుండానే ముందుకు సాగుతోంది. ఒకవేళ వారు తప్పుల్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలనుకున్నా, ప్రతిపక్ష నాయకుడు పినరయి విజయన్ వారికి ఆ అవకాశం ఇవ్వడం లేదు. అయితే ఎలా ఉన్నా కూటమిలోని భిన్నాభిప్రాయాలు పరిష్కరించుకుంటాం. ఇండియా కూటమిని మరింత బలోపేతం చేస్తాం – కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు– బీజేపీ సర్కార్ చీకటి యుగంవైపు నడిపిస్తోంది!

ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై కేసీ వేణుగోపాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశాన్ని చీకటి యుగంపైపు తీసుకెళ్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా న్యూదిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగిన విద్యార్థుల శాంతియుత నిరసన, తర్వాత పోలీసుల అణచివేత చర్యల గురించి కూడా వేణుగోపాల్ ప్రస్తావించారు. విద్యార్థులపై నిరసనల సమయంలో పోలీసు బలగాలు తీసుకున్న కఠిన చర్యల్ని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ సమర్థించుకుంటూనే ఉందని మండిపడ్డారు. మరోవైపు ఉత్తరాఖండ్ హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభ నిర్వహించిన వేదికను, ఆయన ప్రసంగం అనంతరం శుద్ధి చేసిన ఉదంతాన్ని కూడా ఈ సందర్భంగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ గుర్తుచేశారు. భారతదేశం అంధకారం వైపు పయనిస్తోందని చెప్పడానికి ఇలాంటి ఘటనలే నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి దేశంలో ఒక బలమైన పోరాటం జరగడం అత్యవసరమని, తాము కూడా అదే కోరుకుంటున్నామని వ్యాఖ్యానించారు. కాగా, 2014 నుంచి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమే కేంద్రంలో అధికారంలో ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వరుసగా 3 సార్లు (2014, 2019, 2024) లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 2029లో తదుపరి ఎన్నికలు జరగనున్నాయి.

# కల్తీ మద్యం కలకలం




## ● 10 మంది మృతి

**టీ మీడియా , సెప్టెంబర్ 6 , ఢిల్లీ బ్యూరో :**

మధ్యప్రదేశ్‌లో కల్తీ మద్యం కలకలం రేపింది. సాగర్ జిల్లాలోల విషపూరిత మద్యం తాగి ఏకంగా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు అస్వస్థతకు గురయ్యారు. వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల సమాచారం ప్రకారం, సాగర్? జిల్లా కేంద్రానికి సుమారు 30 కిలోమీటర్ల దూరంలోని బండా తహసీల్‌లో ఈ ఘటన జరిగింది. శనివారం రాత్రి ఘూఘర్, నౌరాజ్, బరాజ్ చుట్టుపక్కల ప్రాంతాల చెందిన కొందరు వ్యక్తులు మద్యం సేవించారు. ఆ తర్వాత కాసేపటికే ఆరోగ్యం క్షీణించడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వారిని ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మొదట ఆరుగురు మరణించగా, ఆదివారం మధ్యాహ్నానికి మృతుల సంఖ్య పదికి పెరిగింది.

గ్రామాల్లో స్క్రీనింగ్ ప్రారంభం

ఈ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రభావిత రెండు గ్రామాల్లో వైద్య పరీక్షలు, స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కల్తీ మద్యం సేవించిన వారిని గుర్తించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మరోవైపు మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు తయారు చేశారు? ఎవరెవరికి విక్రయించారు? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

11 మంది చనిపోయారన్న ఎమ్మెల్యే

సాగర్ జిల్లా ఎస్?పీ అనురాగ్ సుజానియా మాట్లాడుతూ, కల్తీ మద్యం సేవించిన తొమ్మిది మంది మృతి చెందినట్లు తెలిపారు. అయితే ఎంతమంది అస్వస్థతకు గురయ్యారన్న దానిపై ప్రస్తుతం స్పష్టమైన సమాచారం లేదని చెప్పారు. ఇదే సమయంలో ఘటన జరిగిన సమయంలో మరో ఇద్దరు మృతి చెందారు. అయితే వారి మరణాలకు కల్తీ మద్యం సేవించడానికే సంబంధం ఉందని ఇప్పటివరకు నిర్ధారించలేదని ఎస్?పీ తెలిపారు. ఆ రెండు మరణాలపై కూడా అధికారులు విచారణ చేపట్టారు. కానీ బండా నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే వీరేంద్ర లోధి మాత్రం కల్తీ మద్యం కారణంగా 11 మంది మృతి చెందినట్లు తెలిపారు. బండా సివిల్ ఆస్పత్రి నుంచి దాదాపు 25 మందిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆస్పత్రులకు తరలించినట్లు ఆయన వెల్లడించారు. అయితే ఈ సంఖ్యపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

తలనొప్పి, వాంతులతో ఆస్పత్రికి

కల్తీ మద్యం సేవించిన పలువురు తలనొప్పి, వాంతులతో ఆస్పత్రుల్లో చేరినట్లు సాగర్ కలెక్టర్ ప్రతిభా పాల్ తెలిపారు. మరో నలుగురి నుంచి ఐదుగురిని మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలోని బుందేల్‌ఖండ్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించినట్లు చెప్పారు. స్థానికులతో అధికారులు మాట్లాడినప్పుడు, మృతులు అక్రమంగా తయారైన కల్తీ మద్యం సేవించిన తర్వాతే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం లభించిందని కలెక్టర్ వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామునే తొలి మరణం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించినప్పటికీ, ప్రాథమిక నివేదికలు ఇంకా అందలేదని కలెక్టర్ చెప్పారు. పోస్టుమార్టం, వైద్య పరీక్షల నివేదికలు అందిన తర్వాత మృతులకు అసలు కారణం కల్తీ మద్యమేనా? అందులో ఏ విషపదార్థాలు ఉన్నాయి? అన్న దానిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

గుజరాత్‌లోనూ కల్తీ మద్యం విషాదం

ఈ ఘటనకు కొద్ది రోజుల ముందే గుజరాత్‌లోనూ కల్తీ మద్యం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. భావ్‌నగర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి 13 మంది మరణించారు. గుజరాత్‌లో మద్యం తయారీ, విక్రయాలు, వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ, అక్రమంగా మద్యం అందుబాటులోకి రావడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది.